నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వనపర్తి

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023
WANAPARTHY
పేజీలు : 12
PAGES



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

- 55 ఏండ్ల అధికారంలో తెలంగాణకు కాంగ్రెస్ చేసింది శూన్యం
- అధికారంలోకి రాగానే మరో 4 కొత్త పథకాలు
- ఎమ్మెల్యేగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి
- కులకచర్ల రోడ్‌షోలో ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్

12

## సంవత్సరంలో కృష్ణా జలాలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో

### మొదట పరిగి నియోజకవర్గానికే సాగునీరు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి సంవత్సరంలో జిల్లాకు కృష్ణాజలాలను అందిస్తామని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డికి మద్దతుగా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన కులకచర్ల లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 55 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. ప్రస్తుతం ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్య పెడుతున్నదన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలేనని, ఎప్పుడూ కుర్చీ కోసం కుమ్ములాటలే తప్ప ఆ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. రేవంత్‌ను ఇప్పుడంతా రేటెంత రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. మొన్న ఓటుకు నోటు, నిన్న సీటుకు రేటు.. రేపు అధికారమిస్తే ప్లాట్లుగా చేసి రాష్ట్రాన్ని అమ్మేయ్యడన్న గ్యారెంటీ ఏమున్నదని ప్రశ్నించారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన పాపానికి అక్కడి రైతులు చెంపలేసుకుంటున్నారన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే మరో నాలుగు కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌లు త్వరలో శుభవార్త వింటారన్నారు. మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించుకొని ప్రగతికి పట్టం కట్టాలని కోరారు.

-పరిగి, నవంబర్ 13



బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపాలని తీర్మానం చేస్తున్న ఎర్రగట్టు తండావాసులు

- కేసీఆర్‌కు పెరుగుతున్న మద్దతు
- తండాల్లో ఏకగ్రీవ తీర్మానాలు
- ప్రతిపక్షాలు వద్దంటూ నినాదాలు
- అధికారపార్టీ వైపే కుల సంఘాలు

## కదులుతున్న పల్లెలు

### బీఆర్ఎస్‌కే జైకొడుతున్న జనం

వనపర్తి జిల్లాలోని పల్లెలన్నీ బీఆర్ఎస్‌కే జై కొడుతున్నాయి. గులాబీ దళపతి, కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాణాలు చేస్తున్నాయి. గ్రామాలతోపాటు తండాల్లోనూ రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. ఇతర పార్టీలు మాకొద్దంటూ బహిరంగానే కారుకు మద్దతు ప్రకటిస్తున్నారు. అభివృద్ధికి అండగా ఉంటామని ముక్తకంఠంతో జనం నినాదిస్తున్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే మా బతుకులు బాగుపడతాయని ప్రజలు చెబుతున్నారు. ఇదే కోవలోకి కుల సంఘాలు సైతం చేరాయి.

- వనపర్తి, నవంబర్ 13
(నమస్తే తెలంగాణ)




వివరాలు 5లో..

## తిరుమలేశుడి సేవకు వేళాయే..

- నేటి నుంచి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- విద్యుద్దీప కాంతుల్లో ఆలయం ముస్తాబు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తాదులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన పాలకవర్గం
- ఉమ్మడి జిల్లాలోనే తొలి, పెద్ద జాతర

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమలేశుడి సేవకు వేళైంది. రాష్ట్రంలోనే పేరొందిన కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 29వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 18న స్వామి అలంకారోత్సవం, 19న ఉద్దాలోత్సవం ప్రధాన ఘట్టాలు కాగా.. మరో నెలరోజుల పాటు జాతర కొనసాగనున్నది. ఉమ్మడి జిల్లాలోనే తొలి, పెద్ద తిరునాళ్లకు భక్తులు లక్షలాదిగా తరలిరానుండగా.. ఆలయ కమిటీ, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆల, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నలుమూలల నుంచి బస్సులు రాకపోకలు సాగించనున్నాయి.

- మూసాపేట(చిన్నచింతకుంట), నవంబర్ 13

వివరాలు 8లో..



అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తి స్వామి ఆలయ ముఖ ద్వారం

## వందేండ్ల భవిష్యత్‌కు బాటలు

- మరోసారి ఆశీర్వదిస్తే రెండింతల ప్రగతి
- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- వనపర్తిలో జోరుగా ఎన్నికల ప్రచారం
- మంత్రి సమక్షంలో భారీగా చేరికలు
- గులాబీ గూటికి వైఎస్సార్‌టీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బూజుల వెంకటేశ్వర్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

9